WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శనివారం 21 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం




# కబ్జాకు గురవుతున్న చెరువు శిఖాలు

## ఎఫ్‌టీఎల్ హద్దుల ఏర్పాటుకు అనువైన సమయం

## చెరువులు, కుంటల ఆక్రమణలపై నియంత్రణ శూన్యం

**హన్మకొండ**

గత కొన్నేళ్లుగా చెరువులు, కుంట శిఖాలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. చెరువు శిఖాల్లో వెంచర్ల పేరిట అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా కూడా అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటుగా సూర్యాపేట రోడ్డు, హన్మకొండ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సిద్దిపేట రహదారులకు ఆనుకుని ఉన్న శివారు ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు దర్జాగా కబ్జాకు గురవుతున్నప్పటికీ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. ఒకవేళ ఎక్కడైనా కబ్జాకు గురైనట్లుగా అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసినా అలాంటి ఫిర్యాదులను బుట్టదాఖలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వాటిని నియంత్రించేందుకు ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేసి అక్రమాలకు చెక్ పెట్టేందుకు -మిగతా 2లో

# అన్నదాతల నిర్బంధం

- రుణమాఫీ కోసం రైతుల పోరు
- ప్రతి పీఎస్ పరిధిలో అరెస్టులు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కట్టడి
- కాంగ్రెస్ సర్కారుపై కర్షకుల ఆగ్రహం

2లో



# కబ్జాకు గురవుతున్న చెరువు శిఖాలు

-మొదటి పేజి తరువాయి

ఇదే సరైన తరుణమని జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

**జోరుగా కొనసాగుతున్న అక్రమణల పరంపర**

గత పదేళ్లుగా రియల్ఎస్టేట్ భూమ్ ఊపందుకో వడంతో రియల్ వ్యాపారులు, బడాపారిశ్రామిక వేత్తలు జనగామ జిల్లా కేంద్రానికి చుట్టూ పరిసర గ్రామాల్లో వేలాది ఎకరాల భూములను కొనుగోలు చేసి వెంచర్ల పేరిట భూవ్యాపారాలు చేస్తున్నారు. అయితే పనిలో పనిగా కొందరు సందు దొరికినప్పు డల్లా చెరువు శిఖాలు, కుంటశిఖాలను తమ స్వాధీ నంలోకి అక్రమంగా తెచ్చుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వాటికి ఎఫ్టీఎల్ హద్దులు ఏర్పాటు చేశాకే ఆక్రమణలు నిజమా.. కాదా..? అనే విషయాలు నిగ్గుతేలుతాయని అధికారులు ప్రజల విజ్ఞప్తులను పరిశీలించకుండా తాత్సారం చేస్తున్నారు.

**హద్దుల ఏర్పాటుకు అనుకూల తరుణం**

రెండు మాసాలుగా జిల్లా వ్యాప్తంగా విస్తారమైన వర్షాలతో చెరువులు, కుంటలు చాలాచోట్ల నిండుకం డను తలపిస్తున్నాయి. అయితే ఇప్పటికే చెరువు శిఖాలు, కుంట శిఖాల ఆక్రమణలతో పాటుగా ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నా యి. ప్రస్తుతం నిండు కుండలను తలపిస్తున్న నీటివనరులకు ఫుల్ట్యాంక్ లెవల్(ఎఫ్టీఎల్) హద్దులను ఏర్పాటు చేయడానికి అనువైన తరుణమని సూచిస్తున్నారు.

**అక్రమాలపై పట్టింపు శూన్యం**

జిల్లాలోని 12 మండలాల పరిధిలో 965 చెరువు లు ఉండగా ఇందులో సుమారు 100 చెరువుల వర కూ రహదారుల పక్కనే ఉండటం గమనార్హం. ప్రధా నంగా రహదారుల పక్కనే ఉన్న చెరువులను లక్ష్యం గా చేసుకుంటున్న కొందరు రియల్ వ్యాపారులు నీటివనరుల పక్కనే ఉన్న భూములను కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని జనగామ, లింగాలఘణపురం, బచ్చన్నపేట, రఘునాథపల్లి, స్టేషన్ఘన్పూర్, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల పరిధి రహదారి పక్కన గ్రామాలకు చెందిన చెరువులు, కుంటశిఖాలు ఆక్రమణకు గురవుతున్నట్లు తెలుస్తోంది.

**అక్రమాలపై కలెక్టర్ దృష్టిసారించాలి**

రహదారుల పక్కన చెరువు శిఖాల అక్రమాలు, ఎఫ్టీఎల్ పరిధిలోని అక్రమనిర్మాణాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్షేత్రస్థాయి అధికారుల కనుసన్నుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శల నేపథ్యంలో కలెక్టర్ రంగంలోకి దిగితే అక్రమాల నిగ్గుతేలే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి :** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదల గు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమా ర్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారులో మంటలు.. ఒకరికి గాయాలు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని మాడుగులపల్లి టోల్ ప్లాజా సమీపంలో మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారులో మంటలు చెలరేగాయి. కారు బ్యాటరీలో సమస్యతో కారు ఆగిపోగా అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి నిద్రమత్తులో ఉండిపోయారు. ఈ క్రమంలో ఒక్కసారిగా బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకుంది. క్షణాల్లోనే కారు మొత్తం తగలపడి పోయింది. రోడ్డు మీద వెళ్తున్న ప్రయాణికులు, స్థానికులు కలిసి . కారు అద్దాలు ధ్వంసం చేసి నిద్రపోతున్న వ్యక్తిని ప్రాణాలతో కాపాడారు. అప్పటికే కారులొ నిద్రపోతున్న వ్యక్తికి ముఖం, చర్మం కాలిన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. .

## అన్నదాతల నిర్బంధం

వరంగల్, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన అన్నదాతలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించింది. అందరికీ అన్నం పెట్టే రైతులను పోలీస్‌స్టేషన్లలో బంధించింది. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలు మాఫీ చేయాలనే డిమాండ్‌తో అన్నదాతలు గురువారం చలో ప్రజాభవన్ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని సగం మందికి పైగా రైతులకు రుణమాఫీ చేయని రేవంత్ సర్కారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచి రైతులపై నిర్బంధ చర్యలు మొదలుపెట్టింది. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన రైతులను అక్రమంగా అరెస్టులు చేసింది. ప్రజాభవన్ కార్యక్రమానికి వెళ్తారనే అనుమానం ఉన్న ప్రతి రైతును పోలీసులు బుధవారం అర్ధరాత్రి నుంచే కట్టడి చేసింది. వరంగల్ పోలీస్ కమిషరేట్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి కనీసం 10మందికి తగ్గకుండా రైతులను పోలీసులు అరెస్టులు చేశారు. రాత్రివేళ ఇళ్లకు వెళ్లి మరీ అదుపులోకి తీసుకోవడంపై కర్షకుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రతిరోజు పంట పొలాల వద్దకు వెళ్లే రైతులు ఇలా కాంగ్రెస్ సర్కారు తీరులో పోలీస్‌స్టేషన్ వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.

**ఉమ్మడి జిల్లాలో సగం మందికి కూడా మాఫీ కాలే..**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఆ పార్టీ ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ పథకం వర్తించలేదు. రైతులకు లబ్ధి చేకూర్చడం కాకుండా పంట రుణాలు మాఫీ చేస్తే అయ్యే ఖర్చును తగ్గించేలా తిరకాసు పెట్టింది. రుణాలు తీసుకున్న వారి వివరాలు సేకరించడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో సగం మంది రైతులకు కూడా రుణం మాఫీ కాలేదు. ప్రభుత్వం మొదట ప్రకటించిన లక్ష రూపాయల్లోపు రుణాల మాఫీకి అర్హులైన వారికి లబ్ధి కలగలేదు. రెండో దశ రుణమాఫీ ప్రక్రియలోనూ ఇదే జరిగింది. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకర్లను, అధికారులను అడిగినా ఫలితం లేకుండా పోయింది. సహకార సంఘాల్లో రుణమాఫీ పూర్తిగా అయోమయంగా మారింది. ఈ నేపథ్యంలో ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలను మాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా ఎక్కడిక్కడ నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. రైతుల నిరసనతో రాష్ట్ర సర్వే పేరుతో కాలయాపన చేసింది. రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ అధికారులకు వివరాలను, కుటుంబ ఫొటోలు ఇవ్వాలని సూచించింది. ఈ సర్వే పేరుతో రెండు వారాలు సాగదీసింది. సర్వే పూర్తయినా అర్హులైన రైతులకు పంట రుణాల మాఫీపై ఎలాంటి ప్రకటన చేయడంలేదు. రుణాలు మాఫీ కాని రైతులు ఆవేదనతో నిరసన కార్యక్రమం చేపట్టారు. తాజాగా చలో ప్రజాభవన్ నిర్వహించాలని నిర్ణయించగా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం విధించింది. కార్యక్రమానికి వెళ్లేవారితోపాటు పొలాలకు వెళ్లే వారినీ పోలీస్‌స్టేషన్లలో, వారి ఇళ్లలో నిర్బంధించింది.

# రైతు క్షేత్ర దినోత్సవం



శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:

శుక్రవారం రైతుల క్షేత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని రాజుపల్లి గ్రామంలో హెచ్ఎం బిసిఐ ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్ శాయంపేట వారి ఆధ్వర్యంలో ఎల్జి 51 లర్నింగ్ గ్రూప్లో 40 మంది రైతులు ఎల్జి 52 లర్నింగ్ గ్రూపులో 40 మంది రైతులు ఉంటారు. వీరిలో 51 మంది రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ రైతులతో మాట్లాడుతూ భూసార అభివృద్ధి నీటి సంరక్షణ వాతావరణ పరిరక్షణ సహజీవాసాలను సంరక్షించే విధంగా కృషి చేయాలని దీంతోపాటు సామాజిక అంశాలను ముఖ్యంగా బాల కార్మిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేస్తూ మంచి పత్తిని ఉత్పత్తి చేసే విధంగా కృషి చేయాలని రైతులు సాంప్రదాయ జీవ భౌతిక యాంత్రిక రసాయన పద్ధతిలో పత్తి పంటను పండించి ప్రపంచ మార్కెట్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మంచి దిగుబడి సాధించాలని రైతులకు చెప్పడం జరిగింది. బీసీఐ పత్తికి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు వస్తుంది అని తద్వారా రాబోయే కాలంలో మంచి పత్తిని ఉత్పత్తి చేసే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జల.రాజు మల్సాని లక్ష్మణరావు తిరుపతిరావు చింత నిప్పుల రమేష్ డైరెక్టర్ గడ్డం రమేష్ మనసాని మాధవరావు క్షేత్ర సిబ్బంది దొడ్డిపాక రవిచందర్ పోతు సునీల్ తరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ గాంధీ ఆసుపత్రిపై బురద జల్లి.. నిరుపేదల మనోధార్యాన్ని దెబ్బ తీయొద్దు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు

మొగుళ్లపల్లి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :



గాంధీ హాస్పిటల్ పై బురద జల్లి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని కేటీఆర్ దెబ్బతీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను 10 సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. గాంధీని నాశనం చేసి కార్పొరేట్ హాస్పటల్ లకు లబ్ది చేకూర్చాలని ఆయన కుట్రలు పన్నుతున్నారన్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్ పై బురద చల్లుతున్నారన్నారని, కేటీఆర్ ఇకనైనా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోవాలని, లేనియెడల ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెప్తారన్నారు.

# బాధిత మహిళకు అండగా సఖి కేంద్రం





-సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అక్కపల్లి గాయత్రి

భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

బాధిత మహిళలకు సఖి సెంటర్ ఎల్లవేళలా ఒక తల్లిలా అందుబాటులో ఉంటుందని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చిన్నయ్య ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రం లోని రైతు వేదికలో జరిగిన మండల సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు,వారిపై జరిగే వేదింపులపై మాట్లాడటం జరిగిందని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు. స్త్రీలను హింసించకుండా చూసుకొని వారితో కలిసి సంతోషంగా జీవిస్తూ, వారి స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలగకుండా కాపాడుకోంటూ,స్త్రీ లను అన్ని రంగాల్లో రానించే విదంగా కుటుంబ సభ్యులు సపోర్ట్ చేయాలని కోరారు.ఎక్కడైనా స్త్రీ హింసకు గురైతే వెంటనే 1 8 1 టోల్ ఫ్రీ నెంబర్ కానీ 100 కానీ ఫోన్ చేయాలని, విద్యార్థినులు అయితే 1098 కి కాల్ చేయాలని కోరారు.బాదిత మహిళకు సపోర్ట్ చేస్తూ ఐదు రకాల సేవలు అయినటువంటి కౌన్సిలింగ్ , న్యాయ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతితో పాటు బాధిత మహిళకి సఖి కిట్టుని ఉచితంగా అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి .ఆర్. డి. ఓ గోవింద్,ఎ.పి.యమ్ లవన్ కుమార్,సోషల్ కౌన్సిలర్ మాదవి,మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో అత్యాధునిక పరికరాల ఏర్పాటు

- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు అందజేత
- జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):



ఎంజిఎం దవాఖానాలో సిఎస్ఆర్ పనుల కింద అత్యాధునిక వైద్య పరికరాలు సరఫరా చేయుటకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎంజీఎం సూపరిండెంట్ మురళీ, ఆర్ఎంవో మురళీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం సమ్మయ్య లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఎంజీఎం ఆసుపత్రిలో కావలసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాల వివరాల నివేదిక అందించాలని ఎంజీఎం సూపరింటెండెంట్ మురళీ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటరమణ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పవర్ గ్రిడ్ జూనియర్ ఇంజినీర్ సీహెచ్ సంపత్, మట్వాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

-వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ డాక్టర్ సురేష్

వర్ధన్నపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):

వర్ధన్నపేట, మహిళా సంఘాల సభ్యులందరూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు భాగస్వాములు అయినప్పుడే దేశంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ ఇల్లంద వైద్యాధికారి డాక్టర్ సురేషులు సూచించారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ-24 కార్యక్రమంలో నాలుగవ రోజు డ్రై డే సందర్భంగా దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్య నిర్మూలనపై మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళాలతో కలిసి శ్రమదానం చేశారు. మహిళా సంఘాల సభ్యులు పాఠశాల విద్యార్థుల సమన్వయ సహకారంతో భారీ మానవహారాన్ని నిర్వహించి పరిశుద్ధతను పాటించుటకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి పొడవున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్యం పట్ల అవగాహన, దోమల నివారణ చర్యలు, రెండు గుంతల



మరుగుదొడ్డి ఉపయోగం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణు ఏపీవో నాగేశ్వరరావు ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ సీసీ గోలి కొమురయ్య ఈసీ రాజు పంచాయతీ కార్యదర్శి రామారావు వివో ప్రతినిధులు భాను బొంతల రజిత మౌనిక అరుణ హర్షవర్ధిని వివో ఏలు ఆకుల స్రవంతి తక్కలపెల్లి శోభ, పద్మావతి, కత్తి స్రవంతి, రమ్య, రమ ,ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక ఏఎన్ఎంలు ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# పిండ లింగ నిర్ధారణ పరిక్షలు చేస్తే కారగారమే...





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి) :**
శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ మురళీధర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన గర్భస్త పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎంటిపి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం, అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలలో ప్రత్యేక శ్రద్ద వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్. ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ మురలీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జగదీశ్వర్, సి డి పి ఓ. శిరీష, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, గవర్నమెంట్ ప్లీడరు వెంకటస్వామి ,జిల్లా మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, కే. వి. రాజు , రామకృష్ణ ,అరుణ్ తదితరుల పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదల వ్యవస్థకు డిపిఆర్ రూపొందించండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**
**- నీటి వనరుల నిర్వహణ రూపకల్పన కోసం శుభ్ కన్సల్టెన్సీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**- పాల్గొన్న బల్దియా కమీషనర్, జిల్లా కు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్20 (ప్రజా జ్యోతి):**
వరంగల్ మహానగరంలో చేపట్టనున్న భూగర్భ, డ్రైనేజీ వరద నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కోసం డిపిఆర్ రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వరద నీటిపారుదల, నీటి సరఫరా వ్యవస్థ సమగ్ర మాస్టర్ ప్లాన్ పై బెంగళూరుకు చెందిన శుభ్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొని సమర్ధ వంతంగా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద మహా నగరమైన వరంగల్ సమగ్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని అన్నారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు సిటీ ఇమేజ్ ను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుటకు ఆదేశాలు జారీ చేసిన మేరకు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు కన్సల్టెంట్ లను ఆహ్వానించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేసినపుడే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సఫలం అవుతుందని, ఆయా విభాగాలు భాగస్వామ్యం అయి వారి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకోవడం ద్వారా సర్వే కోసం క్షేత్ర స్థాయి లోకి వెళ్ళినపుడు సమస్య సులభంగా అవగతం అవుతుందని అన్నారు. రెవిన్యూ ఇరిగేషన్ వారి సహకారంతో ముందుకెళితే భూసేకరణ వంటి అంశాల్లో ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వేలకోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యుజీడి) ఏర్పాటు జరగాలని, స్మార్ట్ సిటీ ద్వారా కొత్త రోడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, కేవలం ప్రాథమిక స్థాయిలో సంబంధిత అధికారులకు భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదలపై అవగాహన కోసం మాత్రమే ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు స్టేక్ హోల్డర్స్ ను భాగస్వామ్యం చేస్తూ త్వరలో విస్తృత స్థాయి లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ నగరం లో యుజీడి ఏర్పాటు కు డిపిఆర్ రూపొందిస్తున్న తరుణంలో వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు యుజీడి ఏర్పాటులో ఆయా విభాగాలకు చెందిన అంశాలపై అవగాహన కలిగి ఉండి అమూల్యమైన సూచనలు, తాజా (అప్డేట్) సమాచారం అందజేయాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుపై ఎన్పిడిసిఎల్, ఆర్ బి, టౌన్ ప్లానింగ్, బల్దియా ఇంజనీరింగ్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, ట్రాఫిక్ పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, ఎన్ ఐ టి లకు చెందిన అధికారులు ప్రాథమికంగా వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. శుభ్ కన్సల్టెన్సీకి చెందిన ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరంలో వారు చేపట్టబోయే సర్వే, అంశాలను గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిజీఎం ఆపరేషన్స్ కిషన్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సెక్రెటరీ విజయలక్ష్మి, ఇన్చార్జి ఎస్ఈ రాజయ్య, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, పిసిబి ఈఈ సునీత, ఆర్ బి ఈఈ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రాన్స్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**-పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.**



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి.**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి–యాదవ రెడ్డిల మనవడు రంజిత్ సునీతా రెడ్డి ల కుమారుడు రుద్రాన్ష్ రెడ్డి మొదటి జన్మదిన మహోత్సవ వేడుకలు అన్నారంలోని ఓ ప్రముఖ కన్వెన్షన్ హాల్ లో జరగగా పాల్గొన్ని ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి ,సరికొండ కృష్ణారెడ్డి,ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉల్లేంగుల యాదగిరి,చిర్ర శ్రీధర్, రామశేఖర్, మరియు స్థానిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 20 :**
ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించే వారితో మర్యాదగా వ్యవహరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి ప్రైవేట్ వాహనాల యజమానులు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోలు, టాటా మ్యాజిక్ లు, ఇతర వాహనాలకు సీరియల్ నెంబర్లు వేయించారు. అనంతరం యజమానులు, డ్రైవర్లకు ఆయన పలు సూచనలు చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అన్ని పత్రాలు అన్నింటిని కలిగి ఉండాలని చెప్పారు. లేనివారు తప్పనిసరిగా నెల గడువులో పత్రాలన్నీ సిద్ధం చేసుకుని చూపించాలని ఆదేశించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని తెలిపారు. ప్రయాణికులు ముఖ్యంగా మహిళల పట్ల మర్యాదగా పద్ధతిగా వ్యవహరించాలన్నారు. వారిపట్ల అమర్యాదగా, అసభ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దె లేకుండా ఉచితంగానే నివాసం ఉంటాం

-ఆస్పత్రి క్వాటర్స్ లో జరుగుతున్న తంతు

-క్వోటర్స్ లో ప్రైవేట్ వ్యక్తుల మకాం

-చూసి చూడనట్టు ఉంటున్న ఉన్నతాధికారులు

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలోనీ ఉద్యోగులు మరియు ఇతరులు ఆసుపత్రి క్వాటర్స్ లో తిష్ట వేసి గత కొన్ని సంవత్సరాలుగా వాడుకుంటూ ప్రభుత్వాన్ని అధికారులను పక్కదోవ పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆసుపత్రి సుపరిడెంటెంట్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉన్న క్వాటర్స్ లో సిబ్బంది తిష్ట వేసి ప్రభుత్వానికి గృహ నివాస ఖర్చులు చెల్లించకుండా పక్కదారి పట్టిస్తూన్నారని సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ఇతరులు సైతం క్వాటర్స్ లో నివాస ఉండడం అనేది దేనికి సంకేతమని అయన అన్నారు. ఉద్యోగుల నుండి హెచ్ఆర్ఏ కట్టుగాకుండా కరెంట్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇచ్చి అధికారులును తప్పుతో పట్టించడం ఇది కుట్రపూరితమైనదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## ఎన్సిసి తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

-కల్నల్ సెంథిల్ రామాదురై



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :

ఎన్సిసి తో విద్యార్థులకు ఉజ్వాల భవిష్యత్తు ఉంటుందని ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామాదురై అన్నారు. ఆయన జడ్పీహెచ్ఎస్ మొగుళ్లపల్లి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ సి సి యూనిట్ ను సందర్శించి ఎన్సిసి శిక్షణకు కావలసిన మౌలిక సదుపాయాలు మరియు నిర్వహించాల్సినటువంటి రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు, విలువైన సూచనలు చేసి ప్రధానోపాధ్యాయులను మరియు ఎన్సిసి అధికారి రాజయ్యను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ సిసి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ఎన్సిసి తో విద్యార్థిని విద్యార్థులకు, క్రమశిక్షణ దేశభక్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు, శారీరక మానసిక ఆధ్యాత్మిక , జీవన విలువలతో కూడిన అంశాలను రెండు సంవత్సరాలలో శిక్షణ ఇస్తారు. వీటితోపాటు డ్రిల్లు ఆయుధ వినియోగం, ఆర్మీ జీవితం ఎలా ఉంటుందో, శిక్షణ ఇస్తారని , వీటితోపాటు ఏ సర్టిఫికెట్ యొక్క ఉపయోగాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు పై చదువులకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉపయోగపడుతుందని సూచించారు. ఈసందర్భంగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ్ పాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఎన్సిసి విద్యార్థులతో కమాండింగ్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, ప్రవీణ్, లలిత, పద్మ, విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన, అటెండర్ మజార్ బెటాలియన్ అధికారి. ప్రేమ్ శంకర్ సౌరస్య ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేసిన ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి

లింగాల గణపురం సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :

మండలంలోని కుందారం గ్రామ ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలు చేస్తున్నామని గ్రామస్థాయిలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రత్యేకంగా ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పిల్లల పట్ల వెలలేని ఆప్యాయత చూపుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో ముందు ఉంటాడని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి ని అభినందిస్తున్నామని తెలియజేశారు . కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీలత, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



రవిశంకర్ , ఉపాధ్యాయులు భాస్కర్ , అనురాధ, సంపూర్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పార్వతి, జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి..

-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన.మున్సిపల్ సిబ్బంది..

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల అందరిని పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం 26,000 నిర్ణయించాలి అని పరకాల మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ కార్మికులు పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి ఎంతోమంది మరణించడం జరుగు చున్నది రాత్రిపూట పనులు చేసే సమయంలో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి అనేకమంది ప్రమాదంలో మరణించిన వారు ఉన్నారు. అలాంటి వారికి ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. భద్రత లేని ఉద్యోగం కాకుండా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000 నిర్ణయించాలి ప్రతి నెల 5వ తారీఖు లోపు అందజేయాలి అని వారు అన్నారు.మున్సిపల్ కార్మికులకు 8 గం ల పని చేసేలా అమలు చేయాలని, ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలి. అన్నారు.. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి. నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్స్ కల్పించాలి. అని డిమాండ్ చేశారు. రాత్రి వేళ డ్యూటీ చేసి కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలి. పని ప్రదేశాలలో రెస్ట్ రూమ్లు ఏర్పాటు చేయాలి. రక్షణ కల్పించాలి. మున్సిపల్ కార్మికుల



పిఎఫ్, ఈఎస్ఐఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి. జమ చేయని మున్సిపల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. దహన సంస్కారాలకు రూ.30,000/-లు ఇవ్వాలి.ప్రమాదాలు, అనారోగ్యాలకు గురైన మున్సిపల్ కార్మికులకు మెరుగైన ఈఎస్ఐఐ వైద్య సహాయం అందించేందుకు ప్రతి మున్సిపాల్టీలోఇఎస్ఐఐ హాస్పిటల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. 60 సంఎరాల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

-సాయుధ పోరాట వారసత్వం సిపిఐ పార్టీ దే

-పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు

వర్ధన్నపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అరెల్లి రవి అధ్యక్షత వహించగా సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె భాషమియ పతాకావిష్కరణ చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం వేట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో 4500 మంది యువకిశోరాలు తమ ప్రాణాలను తునప్రాయంగా పెట్టి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి దోరల భూస్వాముల పటేల్ పట్వారి పెత్తందారుల ఆగడాలను అరికట్టి తెలంగాణను విముక్తి చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ చరిత్ర లేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి పార్టీ మతతత్వ ఉద్యమముగా చిత్రీకరించడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని అలాంటి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు ఏనాటికి నమ్మరని తెలంగాణ సాయుధ పోరాటం అన్ని వర్గాల ఐక్యతతో సాగిన పోరాటం అని ఆ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా పార్టీ అంశాల్లో చేర్చాలని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల శృతి చిహ్నాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని సాయుధ పోరాట అమరవీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గన్నరపు రమేష్, సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ ,గన్నరపు రమేష్ ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్ ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దామెర కృష్ణ, కడమంచి యాదగిరి, అక్బర్ ,సారయ్య సాయిలు , యాకూబ్ తెలంగాణా ప్రజా నాట్య మండలి వారిచే ఉద్యమ గీతాలు ఆలపించారు...

# గురుకులాలలో సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో జరిగే మహదర్నాను విజయవంతం చేయండి.

**గూడూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) :**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ పాత్ర కీలకం తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్న ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ గురుకుల వింగ్ పాత్ర చాలా కీలకమని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి సురేందర్ అన్నారు శుక్రవారం గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో సభ్యత్వ నమోదు ఛాంపియన్ ను టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 28 వరకు వివిధ గురుకులాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ గురుకులాల జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ నెల 28న హైదరాబాద్లో జరిగే మహాధర్నను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు గురుకులాలలో గత ఐదు ఆరు సంవత్సరాల నుండి ప్రమోషన్లు బదిలీలు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అది ఉపాధ్యాయ ఫెడరేషన్ వలన అది సాధ్యమైందని ఆ పోరాట ఫలితంగానే నేడు గురుకుల పాఠశాలలో బదిలీలు ప్రమోషన్లు చేపట్టడం జరిగిందని అన్నారు గిరిజన గురుకుల



పాఠశాలలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకు జీతాలను వెంటనే పెంచాలని త్వరలోనే ప్రిన్సిపాల్ సెక్రటరీ గురుకుల కార్యదర్శినీ వారి సమస్యను వివరించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ గురుకుల వింగ్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ డాక్టర్ అంబేద్కర్ బాలాజీ గోపికృష్ణ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గూడూరు మండల కార్యదర్శి రవీందర్ దామరవంచ గురుకుల ప్రిన్సిపాల్ హేమంత్ నాయక్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజమౌళి సునీత వనజ సంజీవ వీరన్న రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జై కొట్టాల్సిందే..

- బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే...
- రాష్ట్ర బీసీ నాయకుడు పులి రజనీకాంత్

**హన్మకొండ, సెప్టెంబర్20(ప్రజా జ్యోతి):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని బీసీ రాష్ట్ర నాయకుడు పులి రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హనుమకొండలోని బి.సి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిక్కచ్చిగా చేయాలని అన్నారు. బీసీలను ఆయా వర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక, రాజకీయ స్థితిగతులు కూడా వెలుగులోకి తీసుకువచ్చి అవకాశం ఇవ్వాలని అన్నారు. మనదేశంలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు ఎప్పుడు అన్యాయం జరుగుతుందని, అలా అన్యాయం జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన విధంగా బీసీలకు న్యాయం చేయాలని, అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయబోయేటువంటి కార్పొరేషన్లలో కూడా బీసీ నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కులగణన సర్వేతో విద్య,ఉద్యోగ రంగాలతో పాటు వారు సామాజికంగా, ఆర్థికంగా కూడా బలపడే అవకాశం ఉందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బీసీలు 51 శాతం ఉంటే ఇప్పుడు 60 శాతానికి పైగా ఉన్నారని,అసెంబ్లీ ఎన్నికల్లోను,శాసనమండలి ఎన్నికల్లోను బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బిజెపి,బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు దీన్ని దృష్టిలో ఉంచుకొని బీసీలకు సముచిత న్యాయం



కల్పించి,నామినేటెడ్ పదవుల్లో అవికాశాలు కల్పించాలని అన్నారు. బీసీ కులాల సంఖ్య వందల్లో ఉంటే కొన్ని కులాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని,అందరిని కూడా అవకాశం కల్పించడం లేదని అన్నారు. రిజర్వేషన్ల అమలుతో పాటు సంక్షేమ పథకాల అమల్లోనూ, బీసీ కులాలకే కీలక పాత్ర ఉందని అన్నారు. బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణలో కుల గణనకు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాన్ని పరిగణలోకి తీసుకొని కేంద్ర నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బీసీలంతా ఐక్యతగా పనిచేసి, బి. సి లంత ఉద్యమంలా కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుద్ధ వెంకన్న,గుండెకారి రంగారావు,రుద్రారపు రాజు,మహేష్ గౌడ్,రఘు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం..

- తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం
- పిల్లల్లో వచ్చే అన్ని వ్యాధులకు అన్ని సౌకర్యాలతో చికిత్స
- ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర

**హన్మకొండ, సెప్టెంబర్20(ప్రజా జ్యోతి):**



తక్కువ ఖర్చుతో పిల్లల్లో వచ్చే అన్ని వ్యాధులకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో జూనియర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ప్రారంభించినట్టు హాస్పిటల్ యాజమాన్యం, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శరత్ చంద్ర తెలిపారు. శుక్రవారం ఎర్రగట్టుగుట్ట బస్టాండ్ కూడాలిలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే అన్ని వ్యాధులకు వైద్యం అందించడంతోపాటు ల్యాబ్ సౌకర్యం కల్పిస్తున్నామని పిల్లలకు వేసే అన్ని వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దాంతోపాటు న్యూట్రిషన్ సలహాలు సూచన కూడా అందించనున్నట్లు తెలిపారు.

# డిగ్రీ కళాశాలను ఆదునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలి

-ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ



**వర్ధన్నపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మరియు, ధర్మ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట బస్టాండ్ కు దగ్గర శాశ్వత ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సెంటర్ వద్ద ర్యాలిని నిర్వహించిన అనంతరం ధర్నాను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మేకల సుమన్ మాట్లాడుతూ... అగ్రకులాల వారికి కార్పొరేట్ చదువులు బీసీ,యసి, యస్టి, పిల్లలకు స్మశానం లాంటి బడుల్లల్లో చదువులు అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట కార్యదర్శి పొదిల సాయిబాబా, జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, వర్ధన్నపేట ఇంఛార్జి మురళి కృష్ణ, పాలకుర్తి ఇన్చార్జి సునీల్, వెంకటస్వామి, శివకృష్ణ, శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఇంఛార్జి పురేళ్ల విష్ణు వర్ధన్నపేట మీడియా ఇంఛార్జి కంజర్ల రంజిత్,గణేష్, శ్రీకాంత్, స్వామి, సదానందం, సాయి, నాయకులు పాల్గొన్నారు...

# పోలీస్, ప్రెస్ వాళ్ళమని డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

**వాజేడు, ప్రజాజ్యోతి:**

పోలీస్, ప్రెస్ వాళ్ళమని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన వాజేడు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ తెలిపిన వివరాల ప్రకారం... ఏటూరునాగారం, మంగపేట గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు పళ్ళ రాంబాబు, పల్నాడు సతీష్, వద్ది కార్తీక్, మల్లెల కమలాకర్, వావిలాల జనార్ధన్, తాళ్లూరి మధుకర్ అనే వ్యక్తులు పోలీస్, రిపోర్టర్ల మని వాజేడు మండలంలోని జగన్నాధపురం జంక్షన్ వద్ద తెల్లవారుజామున రెండు గంటల సమయంలో అయ్యవారిపేట నుండి ఏటూరునాగారం వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఏపీ 28 టిసి 4224 వాహనాన్ని ఆపి వద్ది కార్తీక్ అనే వ్యక్తి చేతిలో స్టీల్ రాడ్ పట్టుకొని నేను పోలీస్ కానిస్టేబుల్ ని అని ఏటూరునాగారం గ్రామానికి చెందిన ఎండి సద్దాం హుస్సేన్ అను వ్యక్తిని 20వేల రూపాయలు ఇవ్వాలని లేకుంటే స్టీల్ రాడ్ తో చంపుతానని బెదిరించారు. ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి కేసు పెడతామని బెదిరిస్తుండగా ఎండి సద్దాం హుస్సేన్ కిందికి దిగి వారిని చూడగా వాళ్లందరూ ఏటూరునాగారం, మంగపేట గ్రామానికి చెందినవారుగా గుర్తించడంతో అటుగా వెళుతున్న లారీని చూసి అతను గట్టిగా అరుపులు వేయగా వాళ్లందరూ అక్కడనుండి వారి వాహనాల్లో పారిపోయారు. సద్దాం హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది

– మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

అణచివేతపై ధిక్కార స్వరం, ఉద్యమాల ఉక్కు పిడికిలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. శనివారం (సెప్టెంబర్ 21) కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఈ దేశం కోసం, ఈ రాష్ట్రం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆయన త్యాగనిరతిని మంత్రి కొండా సురేఖ స్మరించుకున్నారు. జాతీయ ఉద్యమంలో, తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటాల్లో, సాయుధ రైతాంగ పోరాటంలో, సహకార ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర అద్వితీయమైనదని మంత్రి కొండా సురేఖ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బ్రిటీష్ రెసిడెన్సీ పై జెండా ఎగురవేసినా, తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసినా, 96 ఏళ్ళ వయసులో తెలంగాణ కోసం దీక్ష చేసినా కొండా లక్ష్మణ్ బాపూజీకి మాత్రమే సాధ్యమైందని మంత్రి సురేఖ అన్నారు. విప్లవ పంథాను అనుసరించటంలోనూ, పార్లమెంటరీ పంథాలో సాగటంలోనూ కొండా లక్ష్మణ్ సఫలీకృతులయ్యారని మంత్రి సురేఖ అన్నారు. కొండా లక్ష్మణ్ ఆధ్వర్యంలోనే దేశంలోనే ప్రప్రథమంగా సహకార సంఘాలు పురుడు పోసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతో కృషి చేస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ ఐ హెచ్ టి)కి సీఎం రేవంత్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి వారికి ఘనమైన నివాళి అర్పించారని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ వాదానికి మారుపేరైనా కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల గుండెల్లో సదా కొలువై వుంటారని మంత్రి సురేఖ అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలనోట్ బుక్స్ పంపిణీ

**కేసముద్రం, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**



కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 40విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్లు పెన్నులు పెన్సిల్ నోట్ బుక్స్ స్వీట్స్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పు బోధను అర్థం చేసుకొని భయంతో భక్తితో చదువులో ఉన్నత శ్రేణిలో ఎదగాలని రేపటి మీ ఎదుగుదలకు ఉన్నత స్థితికి నేటి ఈ చదివే పునాదిగా ఉంటుందని, తల్లిదండ్రులకు సమాజానికి గౌరవము కీర్తిని తీసుకురావాలని అందుకు ఈ సమయంలో మీరు మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు సెల్ ఫోన్ (మొబైల్) కు దూరంగా ఉండాలని , సేవా కార్యక్రమాన్ని చిన్ననాటి నుండే మీరు అలవాటు చేసుకోవాలని ,మీకు ఉన్నదాంట్లోనే కొంచెం తోటి వారికి లేని వారికి సహాయం చేయడం అలవాటుగా నేర్చుకోవాలని అప్పుడు దేవుని దీవెనలు ఉంటాయని , అందుకు తల్లిదండ్రులు సమాజం సహాయం చేస్తుందని ,ఉన్నత స్థితిలోకి అది మిమ్మల్ని తీసుకువెళుతుందని బనిశెట్టి వెంకటేష్ తెలిపారు, పిల్లల ఆశీర్వాదాలు దేవుని దీవెనలతో సమానమని మీ దీవెనలు మా నాయకుడు అల్లం నాగేశ్వరరావుకు, మాకు కూడా కావాలని ,మీ మధ్య అతని పుట్టినరోజు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు, హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ పుట్టినరోజు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని మా పిల్లలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ ద్వారా ఈ రీతిగా సాయం చేయడం ఆనందంగా ఉందని మరెన్నో సేవ కార్యక్రమాలు చేసి ప్రజలకు ఆదర్శంగా ఉంటున్న మిమ్మల్ని ఆ దేవుడు దీవిస్తాడని, అల్లం నాగేశ్వరరావు గారికి మా పాఠశాల తరఫున పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని మీరు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని తెలియజేశారు, అందరూ ఒకేసారి పిల్లలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్ భూలోక రెడ్డి, మేడి ఉపేందర్ చిరుత వెంకటేశ్వర్లు బాల్నెదూడయ్య మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి, పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, ఉపాధ్యాయులు ఎం రాజన్న, ఎం శ్రీనివాస్, ఎస్ రఘు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తే సంపూర్ణ ఆరోగ్యం

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి) :**



మారుతున్న జీవనశైలికి అనుగుణంగా చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, సూపర్ వైజర్ నిస్సిమున్నిసా అన్నారు. శుక్రవారం వెల్ది గ్రామంలోని మోడల్ స్కూల్ లో పోషణమాసం సందర్భంగా ఆరోగ్య సంరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. పెరిగే వయసులో ఉన్నవారికి పిల్లలకు పౌష్టికా హారాన్ని అందించడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికా హారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలకు సమతుల్య ఆహారం అందించడం వల్ల ఎదుగుదల, చురుకుతనము ఉంటుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లు తీసుకువచ్చిన రకరకాల పిండి వంటలను, విద్యార్థులకు అందించారు. నిత్యజీవితంలో చిరుధాన్యాలతో చేసుకున్న వంటలను స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్టు హేమలత, పవిత్ర, అంగన్వాడీ టీచర్స్ రజిత, యాదలక్ష్మి, లావణ్య, ఆశా కార్యకర్తలు రాజకుమారి, సరస్వతి, అనిత పాల్గొన్నారు.

# X ద్వారా పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు చేసిన శ్రీకాంత్

**జనగామ జిల్లా సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి ):-**



తిరుమల లడ్డూ వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద దుమారం రేపుతోంది. లడ్డూ తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు, జంతువుల నూనెలను వాడారని వచ్చిన నివేదికలు భక్తుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. పవిత్రమైన తిరుపతి శ్రీవారి లడ్డూను కల్తీ చేయడంతో మహా పాపానికి పాల్పడిన నీచులను శిక్షించాలని, తెలంగాణ రాష్ట్రం లోని జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్ల గడ్డ కాలనీ కి చెందిన చుంచు శ్రీకాంత్ అనే ఓ భక్తుడు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ఫిర్యాదు చేశాడు. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయస్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా హిందువులం అందరం కలిసి నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అన్యమతస్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు ఇవ్వకూడదని అన్నారు. అలాగే గాత ప్రభుత్వం టీటీడీ పవిత్రతను తగ్గించేలా వ్యవహరించిందన్నారు. లడ్డు నాణ్యత విషయంలో విచారణ జరిపి తప్పుంటే బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## రఘునాథపల్లి మండలంలోని పాఠశాలలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి

-పొదల లవ కుమార్



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 20( ప్రజాజ్యోతి) :**

రఘునాథపల్లి మండల కేంద్రంలోని పలు పాఠశాలలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగినది అనంతరం ఎంఈఓ గారిని కలిసి సమస్యల పైన మెమోరండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పొదల లవ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని మండిపడ్డారు ఈ సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని వారన్నారు లేదంటే ఉద్యమం పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు అనంతరం పాఠశాలలలో మూత్రశాలలు పున ప్రారంభించాలని మరియు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అన్నారు విద్యార్థుల పట్ల ప్రభుత్వం మరియు యంత్రాంగం సవతి తల్లి ప్రేమను చూపుతుందని మండిపడ్డారు అలాగే మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు ప్రభుత్వం పూర్తిస్థాయిలో పూర్తి చేయడంలో విఫలమైందని మండిపడ్డారు ఆ యొక్క పనులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు అదేవిధంగా పాఠశాలలలో ఆట మైదానంలో ఉన్నటువంటి కలుపు మొక్కలకు గడ్డి మందు పిచికారి చేపించాలని అన్నారు అదేవిధంగా క్రీడా ప్రాంగణం పేరుమీద విద్యాసంస్థలలో పెట్టిన చెట్ల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గొడుగు రమేష్, రొయ్యల మహేష్,బాసగల్ల అక్షిత్, సుద్దాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ఘన సన్మానం





**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రాజుగౌడ్,మేడిపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఇద్దరు కళాకారులుగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిభను నలుదిక్కుల ప్రదర్శించగా వీరి కలను గుర్తించి హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ కింగ్ కోటి హాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి సినీ సంగీత విభావరి పోటీలలో మేడిపల్లి రాజుగౌడ్,మేడిపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఇద్దరికీ ఉత్తమ గాయకులుగా ఇందిరా అవార్డు హీరో సుమన్ చేతుల మీదుగా అందుకొన్నారు.ఇందుకుగాను లక్ష్మారెడ్డిపల్లి గ్రామస్తులు వారిని ఘనంగా శాలువా తో సత్కరించి నగదు ప్రోత్సాహంగా రూ 5,116లు వారికి అందించారు.ఈ సందర్భంగా మేడిపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక శాఖలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేసే కార్యక్రమంలో మాకు అవకాశం కల్పించాలని వారు ఈ సందర్భంగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మొలుగురి రాజు,గడ్డం పున్నం చందర్,వీరమల్ల వీరారెడ్డి,ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత దళిత బంధు అరహులైన వారికి ఇవ్వాలి



**గంగారం సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి) :**
గంగారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించాలి ఎంపీడీవో కు వినతి పత్రం అందించడం జరిగినది తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంగళవారం చింతకానీ మండలంలో రెండో విడత దళిత బంధు మంజూరైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు గంగారం మండలంలో రెండో విడత దళిత బంధు ధ్రువపత్రాలు అందించాలి అదేవిధంగా ములుగు నియోజకవర్గంలోని గంగారం మండలం మహబూబాద్ జిల్లా తులవులైన రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే ధ్రువపత్రాలు అందించాలని లబ్ధిదారులు కోరనైనది ఈ కార్యక్రమంలో దుర్గం నారాయణ దుర్గం సాంబయ్య దుర్గ మురళి జనగం వెంకన్న సంతోష్ శోభన్ సమ్మయ్య పాపయ్య యాకయ్య ఏకాంబరం శీను నారాయణ దారా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాను పోషణ లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలి.

-సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలి.
-జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :**
ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో జిల్లాలో పిహెచ్ సి స్థాయి నుండి 0-6 సంవత్సరాల పిల్లల పోషణ లోపం గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని రాజమణి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. లలిత దేవి మాట్లాడుతూ జిల్లాలో ప్రతీవారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాము అని , రక్తహీనత శిభిరాలను నిర్వహించి గర్భిణీ, బాలింతలు మరియు కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహిస్తామని, జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి డి పి వో లు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ టీం పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసర సునీల్ రెడ్డి అన్న కీసర సుభాష్ రెడ్డి ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఏడు నూతల గ్రామంలోని వారి ఇంటి వద్ద నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూక్య వీర్య నాయక్, గిరగాని కార్తీక్ గౌడ్, రామవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాస కార్యక్రమం సందర్భంగా శుక్రవారం మండలంలోని రామవరం గ్రామంలోని 03వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కే. రజిత ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బి ఎస్ కే వైద్యులు రజనీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషక విలువల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల, వైద్య సిబ్బంది, ఏ డబ్ల్యు హెచ్ వాణి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## బోయిని కుమార్ కూతురుని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని కుమార్ కూతురు సారి ఫంక్షన్ లో పాల్గొని ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి, బోయిని కుమార్, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామితదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ సెకండరీ బాలికల క్రీడా మైదానంలో ఎస్ జి ఎఫ్ ఐ మండల చైర్మన్ మండల విద్యాధికారి దేవా ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జి పూర్ణిమ ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించరు.ఈ పోటీలు అండర్ 14 అండర్ 17 బాల బాలికల విభాగాలలో నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు సహాయంతో మెమొంటోలను అందజేశారు. అనంతరం ఎస్ జి ఎఫ్ ఐ మండల కన్వీనర్ పూర్ణిమ మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థిని విద్యార్థులకి శరీర దృఢత్వానికి మరియు మానసిక పరిపక్వతకు దోహదపడతాయని మరియు క్రీడలలో రాణించినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరిత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి సరావత్ సుల్తానా ,పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత,ఎల్కటి శరత్,నాగేశ్వరరావు డిటిఎఫ్ మండల బాధ్యులు మడక మధు,మరియు తదితరులు పాల్గోన్నారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు

**– మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**

**– జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**మరిపెడ,సెప్టెంబర్20 (ప్రజా జ్యోతి) :**



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు, ప్రథం ఏద్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్,చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అనంతరం డాక్టర్ లయన్ రెడ్యానాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని, ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని, నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు. మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే, కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి.మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు.ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే, కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ – ఆప్తమాలాజిస్ట్, ప్రథం ఎద్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్, సరిత శ్రీహరి సింగ్, డాక్టర్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, జన వికాస సంస్థ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, దోనికెన ఉపేంద్ర,ఏఎన్ఎంలు ఎస్.కె హుస్సేన్ బీ, మోహినమ్మ, ఆశ కార్యకర్తలు జ్యోతి,రమాదేవి, నీల,అంగన్వాడీ టీచర్స్ విజయ,నవనిత, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**– జిల్లాలో విద్యా, వైద్యం, పరిశుభ్రత, పరిరక్షణ ప్రత్యేక చర్యలు**

**– జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మరిపెడ,సెప్టెంబర్20(ప్రజా జ్యోతి) :**



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు –ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలుఅందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగాఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకిబాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీబివి ప్రిన్సిపల్ మాధవి,హరి సింగ్ రాథోడ్,మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**

మండలంలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం పరామర్శించారు. రామవరం గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి దుంబాల లక్ష్మణ్ జి గత వారం క్రితం మరణించగా వారి ఇంటికి వెళ్లి లక్ష్మణ్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కుందూరు పురుషోత్తం రెడ్డి కొద్దిరోజుల క్రితం మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాజేందర్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్ రాజేందర్ కు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం మట్వాడ సిఐ టీ గోపి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పదోన్నతి అనేది వృత్తి పరమైన జీవితంలో మరింత బాధ్యతను పెంచే అంశమని అన్నారు. కష్టపడి పనిచేసి డిపార్ట్మెంట్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు విఠల్, నవీన్ కుమార్, సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ అశోక్ మరియు ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకుడు మంథని రాజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఠాకూర్ మహేందర్ సింగ్ మానవత దృపదంతో రాజేందర్ కుటుంబనికి అయన స్నేహితులు సంతోష్ సింగ్, మల్లికార్జున గార్ల సహకారంతో మృతుని కుటుంబానికి తన తల్లి తండ్రుల చేతుల మీదగా 75000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.వారి వెంట అయిలి సాంబమూర్తి, తడకల శ్రీనివాస్, కొంతం సంపత్, అభిషేక్, బల్ల శ్రావణ్ కుమార్, సంతు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో స్టాక్ బోర్డు డీలర్లు ఏర్పాటు చేయాలి

**పాలకుర్తి సెప్టెంబర్ 20( ప్రజాజ్యోతి) :**





రేషన్ షాపుల ముందు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఎంఆర్ఐ రాకేష్ ముదిరాజ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల డీలర్ల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోనిప్రతి రేషన్ షాపులో తప్పనిసరిగా స్టాక్ బోర్డు, ధరల పట్టికల బోర్డులు షాపు ల ముందు డీలర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.రేషన్ సరుకులు పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కార్డుదారులు అమ్మినా కొనుగోలు చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తెలిపారు. అనంతరం రేషన్ డీలర్లు సంగం తహసిల్దార్ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కమ్మగాని రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు చత్రు, వెంకటేశ్వర్లు, నారాయణ మధుసూదన్, పార్వతి, సోమేశ్వర్, కుమార్, ఆంజనేయులు, డీలర్ లు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**



మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గంట సంజీవరెడ్డిని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్ గాపెద్దపోయిన ఐలయ్యతో పాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులుగా ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మార్కెట్ చైర్మన్ గా నియామకం చేసినందుకు సీఎంరేవంత్ రెడ్డికి, ఆయా శాఖల మంత్రులకు,ప్రభుత్వ సలహా గారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరమార్శించిన ఎమ్మెల్యే

**టేకుమట్ల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి న్యూస్ :**



మండలంలోని వెలిశాలగ్రామంలో బొడ్డు సమ్మయ్య.పంగిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షుడు కోశాని మహేందర్ తల్లి, గరిమిళ్ళపల్లి లో సారమ్మ,బండపల్లి లో నూకలరాజయ్య. ఇటీవలవివిధ కారణాలతో మరణించడంతో విషయంతెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుల కుటుంబాలను పరామర్శించిమృతికి గల కారణాలనుఅడిగి తెలుసుకునిసంతాపం వ్యక్తంచేశారు.ఆయన వెంటకాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కోటగిరిసతీష్ గౌడ్,మాజీజడ్పీటిసిపులి తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం,బండి రవీందర్.పొన్నం సాంబయ్య.ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య,మోతే రాజమౌళి.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడుబొడ్డు తిరుపతి,బీసీసెల్ మండలఅధ్యక్షుడు తోడేటికుమార్.వీవర్స్ జిల్లాఅధ్యక్షుడు ఆడెపు సంపత్,బొల్లికొండ రాజయ్య,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేందర్,జిల్లా నాయకులుకత్తి సంపత్,తోట గట్టయ్య,సట్ల కొమురయ్య,సంగి రవి,కొయ్యల చిరంజీవి,కూర రాజిరెడ్డి,గునిగంటి మహేందర్,వంగ నరేష్.దొంతుల శ్రీనువాస్,అమ్ము తిరుపతి.వంగ కుమారస్వామి.కోరే చంద్రమౌళి,స్వామి రావు, రామారావు.మాదాసి మహేందర్,పంజాల రవి.పొన్నం తిరుపతి.అందె కుమార్,తీగల మలహలరావు. అబ్బ అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర వెంకట రమణారెడ్డి ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ కు లేదు

**-మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్**

**శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :**



భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు లేదని మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని గణేష్ నిమజ్జనంలో జరిగిన గొడవను రాజకీయం చేసింది కాంగ్రెస్ నాయకులే అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారం చేపట్టి శాయంపేట మండలానికి చేసిందేమీలేదని మాయ మాటలు చెప్పి పూట గడుపుతున్నాడు, కనీసం మండలానికి బస్సు సౌకర్యం కల్పించలేదని ఎద్దేవా చేశారు. హనుమకొండ నుండి శాంపేటకు వచ్చు బస్సులు రావడం లేదని ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ కనీసం బస్సు సౌకర్యం కల్పించని ఎమ్మెల్యే మీ కార్యకర్తలు భూపాలపల్లి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని విమర్శించే స్థాయి కి మీరు ఎదగలేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో విఫలమైందని రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని అధికారం ఉంది కదా అని అక్రమ కేసులు పెట్టడం సిగ్గు సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజాపాలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల పార్టీ నాయకులు మారపల్లి మోహన్ మారపల్లి కరన్ బాబు యూత్ నాయకులు అరికెళ్ల వెంకట్ నమిత బాజీ అశోక్ తదితరులు ఉన్నారు.

# మహిళల సంక్షేమం కోసం వ్యవస్థల మధ్య సమన్వయం ఉండాలి






**-మహిళా సహాయత కమిటీల శిక్షణ.**

**-ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి.**

**ఆత్మకూరు, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :**

మహిళల సంక్షేమం కోసం పనిచేసే వ్యవస్థల మధ్య సమన్వయం ఉండాలని ఆత్మకూరు మండల ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండల కేంద్రం లో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా సహాయత కమిటీ ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో మహిళలకోసం, వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు, అవకాశాలు ఉన్నాయి అని, వాటిని ఉపయోగించుకొనేటట్లు చేయాలని అన్నారు. సర్వోదయ సంస్థ గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేసి మహిళా సమస్య లపై పనిచేసే విధం వారికి శిక్షణ కల్పించడం అభినందనీయమని అన్నారు. మహిళల సమస్య లపై పని చేసే వ్యవస్థలు కలిసి పని చేసినప్పుడు పరిష్కారం తొందరగా జరుగుతుంది అని అన్నారు. ఆత్మకూరు ఎస్సై రమేష్ మాట్లాడుతూ కుటుంబాలలో ఆడమగ తేడా లేకుండా సమాన విలువ ఇచ్చి పెంచాలని, కుటుంబ ప్రభావం వ్యక్తి మీద ఎక్కువ ఉంటుంది అని, తర్వాత సమాజ ప్రభావం ఉంటుంది అని అన్నారు. సమస్య గుర్తించిన వెంటనే పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. అడ్వకేట్ సత్యానారాయణ మాట్లాడుతూ మహిళ ల రక్షణ చట్టాలు, వ్యవస్థ లను వివరించారు. సఖి సెంటర్ అడ్మిన్ మాటాడుతూ భాదిత మహిళలకు అందించే సహకారం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, ఏపీఎం లలిత, సర్వో దయ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర, సఖి నుండి హరిత, ఐదు గ్రామల మహిళల సహాయత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.